


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నిజామాబాద్ కామారెడ్డి

శనివారం 28 డిసెంబర్ 2024 3 పేజీలు




### సమ్మెలో ఉపాధ్యాయురాలు...

# మా చదువులు సాగేది ఎట్లా

## - 15 రోజుల నుండి విద్యా బోధన లేదు

## - పరీక్షల్లో ఫలితాలు శూన్యమే



**సూర్య రెంజల్**

ఉద్యోగాలను క్రమబద్ధీకరణ చేయాలంటూ సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కొనసాగడంతో విద్య బోధన చేయవలసిన ఉపాధ్యాయురాలు సమ్మెలోకి వెళ్లడంతో, మా చదువులు సాగేదెట్లని విద్యార్థులు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. రెంజల్ మండలంలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో గత 15 నుంచి 20 రోజుల నుండి విద్యార్థులకు విద్యాబోధన చేసే ఉపాధ్యాయులు లేకపోవడంతో విద్యార్థులు ఆందోళనకు గురవుతున్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను తో పాటు, ఉద్యోగ క్రమబద్ధీకరణ చేయాలంటూ సమ్మెలో పాల్గొనడంతో తమకు తరగతి గదిలో విద్య బోధన లేకపోవడంతో తమ చదువులు సాగేదెట్లని విద్యార్థినిలు వాపోయారు. ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు సుమారు 240 పైగా విద్యార్థులు పాఠశాలలో ఉన్నారని, ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు విద్యా బోధన చేయడానికి ఉపాధ్యాయులు లేకపోవడంతో గత 20 రోజుల నుండి విద్యార్థుల తోనే తరగతులను కొనసాగించడం జరుగుతుందన్నారు. తరగతి గదిలోని విద్యార్థులతోనే తమకు వచ్చిన డౌట్లను ఒకరికి ఒకరం పరిష్కారం చేసుకో వడం జరుగుతుందన్నారు పదవ తరగతి పరీక్షల్లో ప్రతి ఏటా ఉత్తీర్ణత సాధిస్తూ ఆదర్శంగా నిలుస్తు న్నాయని, ఇప్పుడు ఉత్తీర్ణత సాధించడానికి విద్య బోధన (మిగతా 2లో)

# కాంగ్రెస్ గొప్ప నాయకున్ని కోల్పోయింది

### - ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ

**సూర్య కామారెడ్డి**



కాంగ్రెస్ గొప్ప నాయకున్ని కోల్పోయింది అని ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ అన్నారు. భారత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, కాంగ్రెస్ నాయకులు ఘనంగా నివాళు లర్పించారు. ఆయన మరణం పట్ల యావత్ భారతదేశం దిగ్భ్రాంతికి గురయ్యారు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఓ మంచి ప్రధానిని కోల్పోయామని అన్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలవేసి 2 నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ డాక్టర్ మన్ మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు ఆయన ప్రధానిగా ఉన్న హయాంలో తెలంగాణ రావడానికి కారణం సోనియా గాంధీతో పాటు సమాన హక్కు మన్మోహన్ సింగ్ కు చెందుతుం దన్నారు. ఆయన చేసిన సేవలు దేశానికే కాకుండా ప్రపంచ దేశాలకు ఆర్థిక సందిగ్ధ లో ఉన్నప్పుడు తన సలహాల ద్వారా ఎన్నో దేశాలను ఆర్థిక సంక్షోభం నుండి బయట పడేశారు. స్వర్గీయమన్మోహన్ సింగ్ 2004 నుంచి 2014 వరకు దేశ ప్రధానిగా పనిచేశారు. ఈ సమయంలో కీలకమైన ఆర్థిక సంస్కరణలకు పెద్దపీట వేశారు. ప్రధానిగా నెహ్రూ, ఇందిరాగాంధీ, నరేంద్ర మోదీ, తర్వాత (మిగతా 2లో)



### మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం

# దేశానికి తీరని లోటు

### - కామారెడ్డి శాసన సభ్యులు

### కాటిపల్లి వెంకట రమణ రెడ్డి



**సూర్య కామారెడ్డి**

స్వర్గీయమాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం చాలా బాధాకరమని కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. దేశం గొప్ప ఆర్థిక సంస్కర్తను కోల్పోయిందని, మన్మోహన్ సింగ్ మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని ఆయన అన్నారు. మన్మోహన్‌సింగ్ దేశానికి అవిశ్రాంతంగా సేవలందించారని కొనియాడారు. ఆయన మృతి దేశానికి తీరని (మిగతా 2లో)

### ఎస్ఐ సూసైడ్ కేసులో

# విచారణ అధికారిగా సిఐ సంతోష్

**సూర్య కామారెడ్డి**

జిల్లాలో సంచలనం ఒక ఎస్సై ఒక మహిళా కానిస్టేబుల్ ఒకప్రైవేట్ ఆపరేటర్ ఆత్మహత్య కేసు మిస్టరీగా మారిన అంతుచిక్కని ఆత్మహత్యల సంఘటన ఎట్టకేలకు అడ్లూరు ఎల్లారెడ్డి చెరువులో మృతదేహాలను వెలికి తీసి పోస్టుమార్టం నిర్వహించి వారి స్వ గ్రామాలకు పంపి అంత్యక్రియల తర్వాత మరుసటి రోజు ఈ కేసు విచారణ కొరకు ప్రత్యేక విచారణ కమిటీని నియమించింది సదాశివ నగర్ మండల సిఐ సంతోష్ ఆధ్వర్యంలో ముగ్గురితో (మిగతా 2లో)



### స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు పెంచకుండా

# ఎన్నికలకు పోవద్దు

- రిజర్వేషన్లు పెంచకుండా ఎన్నికలకు వెళ్తామంటే తీవ్ర పరిణామాలు
- జనవరి 3న ఇందిరా పార్కు వద్ద భారీ సభ
- రానున్న జనగణనలో భాగంగా బీసీ కులగణన చేపట్టాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని ఎమ్మెల్సీ కవిత డిమాండ్
- ఎమ్మెల్సీ కవితతో భేటీ అయిన 40కిపైగా బీసీ కుల సంఘాల నేతలు



**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిది**

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్లను 42 శాతానికి పెంచకుంటే తాము ఎన్నికలు జరగనివ్వబోమని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ మేరకు రిజర్వేషన్లు పెంచిన తర్వాతే ప్రభుత్వం ఎన్నికలను నిర్వహించడంపై ఆలోచన చేయాలని, లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడుతామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఇచ్చిన హామీల అమలు కోసం జనవరి 3న ఇందిరా పార్కు వద్ద భారీ సభను నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. దాదాపు 40కిపైగా బీసీ కుల సంఘాలకు చెందిన నాయకులు శుక్రవారం నాడు ఎమ్మెల్సీ కవితతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా బీసీల సమస్యలు, హామీల అమలు కోసం ప్రభుత్వంపై ఒత్తడి తెచ్చే (మిగతా 2లో)

# సమ్మెలో ఉపాధ్యాయురాలు... మా చదువులు సాగేది ఎట్లా

**(మొదటి పేజీ తరువాయి)**

లేకపోవడంతోనే పదవ తరగతి విద్యార్థులకు ఫలితాలు శూన్యంగానే కనిపిస్తున్నాయని విద్యార్థినిలు పేర్కొన్నారు. పాఠశాలలో సిఆర్ టిలు పగలు ఇద్దరు, రాత్రిలో ఇద్దరు విధులు నిర్వహిస్తూ ఉంటారని ఇప్పుడు వారు విధులకు రాకపోవడంతో భయాందోళనలకు గురివుతున్నామన్నారు. 100% సమ్మెలో భాగంగా పాఠశాలలోని సీఆర్టీలు, ఏఎన్ఎంలు, అకౌంటెంట్లు, ఎస్ వోలు, స్వీపర్, వాచ్ మెన్ తో పాటు వంట కార్మికులు కూడా సమ్మెబాటలోకి వెళ్లే అవకాశం ఉందని పేర్కొన్నారు. వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులు నష్టపోయే పరిస్థితులు కనిపిస్తూనే ఉన్నాయి. విద్యార్థుల విద్య బోధనలకు నిలిచిపోకుండా ఉండేందుకై ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాల్సిందే.

## 15 రోజుల నుండి విద్యాబోధన లేదు.

**- విద్యార్థిని అమూల్య (10 తరగతి)**



15 రోజుల నుండి తమకు తరగతులు జరగడంలేదని దీనితో తమ చదువుని నష్టపోతమని భయం వేస్తోందని విద్యార్థిని తెలిపారు. ఉపాధ్యాయురాలు లేకపోవడంతో పాఠశాలలో విద్యార్థులతోనే తరగతులను నిర్వహించడం జరుగుతుందన్నారు.

## పదవ పరీక్షల్లో ఫలితాలు శూన్యమే.

**- విద్యార్థిని వేదిక(10 తరగతి)**

క్లాసులు లేకపోవడంతో తమకు సబ్జెక్టులు పూర్తికాక, పరీక్షలు సమయంలో ఉపాధ్యాయులు సమ్మెకు వెళ్లడంతో, పదవ పరీక్షల్లో తమ ఫలితాలు శూన్యంగానే కనిపిస్తున్నాయని విద్యార్థిని ఆవేదనను వ్యక్తం చేసింది.



# స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు పెంచకుండా ఎన్నికలకు పోవద్దు

**(మొదటి పేజీ తరువాయి)**

కార్యచరణపై సుదీర్ఘంగా చర్చలు జరిపారు. అనంతరం ఎమ్మెల్సీ కవిత విలేకరులతో మాట్లాడుతూ... స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడానికి ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయని, కానీ ప్రధాన డిమాండ్ గా ఉన్న బీసీల రిజర్వేషన్ పెంపుపై స్పష్టత ఇవ్వకుండా ఎన్నికలు జరపడానికి వీలు లేదని తేల్చిచెప్పారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ లో పేర్కొందని గుర్తు చేశారు. రిజర్వేషన్లు పెంచకుండానే ఎన్నికలు నిర్వహిస్తారా అన్న అనుమానాలు కలుగుతున్నాయని, రిజర్వేషన్లు పెంచకుంటే ఎన్నికలు జరగనివ్వబోమని ప్రకటించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా ఎన్నికలు నిర్వహిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. మండల కేంద్రాల్లో, జిల్లాల్లో నిరసన ప్రదర్శనలు చేస్తామని స్పష్టం చేశారు. బీసీ డెడికేటెడ్ కమిషన్ నివేదిక ఇచ్చాకా, బీసీ జనాభాను వెల్లడించిన తర్వాతే ప్రభుత్వం ఎన్నికలపై ఆలోచన చేయాలని, అంత వరకు స్థానిక సంస్థల ఎన్నికల గురించి ప్రభుత్వం ఆలోచన చేయకూడదని సూచించారు. రానున్న జనగణనలో భాగంగా బీసీ కులగణన చేపట్టాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. బీసీలకు అన్యాయం చేస్తున్న ప్రభుత్వాల వైఖరిని ఎండగడుతామని చెప్పారు. ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ ను యధాతథంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇది ట్రైలర్ మాత్రమే... జనవరి 3న సినిమా చూపిస్తామని వ్యాఖ్యానించారు. జనవరి 3 నాటి సభకు పెద్ద ఎత్తున ప్రజలు హాజరు కావాలని పిలుపునిచ్చారు. బీసీల సంక్షేమం కోసం బీఆర్ఎస్ పార్టీ హయంలో ప్రవేశపెట్టిన పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేయడం పట్ల ఎమ్మెల్సీ కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీలకు, ముఖ్యంగా పేద ప్రజలకు ఎంతగానో లబ్ధీ చేస్తున్న పథకాలను నిలిపివేయడం సరికాదని సూచించారు. బీఆర్ఎస్ ప్రవేశపెట్టిన పథకాలను కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బొల్లా శివశంకర్, సుమిత్ర ఆనంద్, మఠం భిక్షపతి, అనంతుల ప్రశాంత్ , పెంట రాజేష్, ఆలకుంట హరి, ఆర్వి మహేందర్, గోవర్ధన్ యాదవ్, గొరిగే నరసింహ, గోప సదనందు, కోట్ల యాదగిరి, ఎం నరహరి, దుగట్ల నరేష్, ఇతరి మారయ్య, కుమార స్వామి, గంధాల శ్రీనివాస్ చారి, రమేష్ బాబు, జి హరిప్రసాద్, సురేందర్, విజేందర్ సాగర్, శ్రీధర్ చారి, రవీంద్రనాథ్, కే శ్రీనివాస్, ప్రవీణ్, భారత అఖిల్, హరి దేవ్ సింగ్, సురేష్, మురళీకృష్ణ, నిమ్మల వీరన్న, మందుల శ్రీనివాస్, కే నరసింహ రాజు, ప్రవీణ్, పార్వతయ్య, నరసింహ, కడెకేకర్ రాకేష్, ఆవుల మహేష్, ఎంగులూరి శ్రీను, హుస్సేన్, రామచందర్, వాడేపల్లి మాధవ్, శ్యాంసింగ్ లోదే, దామ శివ కుమార్, వేణుమాధవ్, ఎండి నవీద్, వరలక్ష్మి, స్వప్న, లావణ్య యాదవ్ పద్మా గౌడ్ సూర్య పల్లి పరశురాం, ఏ చాలా దత్తాత్రేయ, జిల్లా నరేందర్, డాక్టర్ కీర్తి లతా గౌడ్, వింజమూరి రాఘవాచారి, సాల్వా చారి, రూపా దేవి, అప్ప సతీష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గొప్ప నాయకున్ని కోల్పోయింది

**(మొదటి పేజీ తరువాయి)**

అత్యధిక కాలం దేశ ప్రధానిగా ఆయన కొనసాగారు. మన్మోహన్ సింగ్ దాదాపు 33 ఏళ్ల పాటు పార్లమెంట్ సభ్యుడిగా సైతం కొనసాగారు. 1991లో రాజ్యసభలో అడుగుపెట్టిన మన్మోహన్ సింగ్.. ఆనాడు ప్రధానిగా పీవీ నరసింహారావు ఉన్న సమయంలో ఆర్థిక మంత్రిగా పనిచేశారు.అలాగే ఆర్థిక శాఖలో సలహాదారుగా, కార్యదర్శిగా, ఆర్బీఐ గవర్నర్‌గా కూడా పనిచేశారు.అయితే, 1991లో దుర్భర ఆర్థిక పరిస్థితుల నుంచి దేశాన్ని గట్టెక్కించడానికి మన్మోహన్ సింగ్‌ను రాజ్యసభకు పంపి ఆర్థిక మంత్రిగా చేశారు. పీవీ నరసింహారావు లిబరలైజేషన్, ప్రివటైజేషన్, గ్లోబలైజేషన్ పాలసీతో దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టిన ఘనత మన్మోహన్ సింగ్ దే ప్రభుత్వ సంస్థలు, బ్యాంకుల ప్రైవేటీకరణ ద్వారా నాటి సంస్కరణలు చిరస్థాయిగా నిలిచి పోతాయి.1991 నుంచి 1996 వరకు ఆర్థిక శాఖ మంత్రిగా పనిచేశారు. ఆయన హయాంలోనే అత్యధిక జీడీపీ 10.2శాతం వృద్ధి రేటు నమోదవ్వగా.. వెనుకబడిన వర్గాలకు 27 శాతం సీట్ల కేటాయింపుజరిగిందిఅన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ యువజన కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ ఇలియాస్, టి పి సి సి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇంద్రకరణ్ రెడ్డి గ్రంథాలయ చైర్మన్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు పట్టణ అధ్యక్షులు పండ్ల రాజు కామారెడ్డి మండల అధ్యక్షులు గూడెం శ్రీనివాస్ రెడ్డి ఈద మండలాల నాయకులు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయించాలి

**సూర్య- బిక్కనూర్**

మండలంలోని కాచాపూర్ గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీకి మాజీ ఎంపీపీ బ్లైండ్ల సుదర్శన్ కోరారు. శుక్రవారం ప్రభుత్వ సర్వదారు షబ్బీర్ అలీని కాంగ్రెస్ పార్టీ నాయకులతో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామంలో పెండింగ్ లో ఉన్న పనులకు నిధులు కేటాయించాలని కోరారు. గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయిస్తానని షబ్బీర్ అలీ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లింగాల కిష్ట గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బల్యాల సుదర్శన్, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు కమ్మరి అశోక్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.



# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు

**(మొదటి పేజీ తరువాయి)**

లోటన్నారు. "మన్మోహన్‌సింగ్ మరణం చాలా బాధాకరం. దేశం గొప్ప ఆర్థిక సంస్కర్తను కోల్పోయింది. దేశానికి మన్మోహన్‌సింగ్ అవిశ్రాంతంగా సేవలందించారని గుర్తు చేశారు. దూరదృష్టితో ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చారనీ, ఉపాధి హామీ, ఆధార్, ఆర్టీఐ, విద్యా హక్కు చట్టం తీసుకొచ్చారనీ, అనేక పదవులను మన్మోహన్ సమర్థంగా నిర్వహించారని అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నానని తెలిపారు. దేశాన్ని ఆర్థికంగా మన్మోహన్ కొత్త పుంతలు తొక్కించారని కొనియాడారు మన్మోహన్‌సింగ్ అందించిన సేవలు చిరస్మరణీయమైనవని గుర్తు చేశారు.

# ఎస్ఐ సూసైడ్ కేసులో విచారణ అధికారిగా సిఐ సంతోష్

**(మొదటి పేజీ తరువాయి)**

కూడిన ఈ కమిటీ త్వరిత గతిన విచారణ చేసే విధంగా పని చేయాలని ఆమె ఆదేశించారు. ముగ్గురి ఆత్మహత్యల సంఘటనం మిస్టరీగా మారడంతో పోలీసులు తల పట్టుకుంటున్నారు ఏది ఏమైనా చేసి ఛేదించాలని పట్టుదలతో పోలీసులు ఉన్నట్లు తెలుస్తోంది. సంతోష్ ఆధ్వర్యంలో విచారణ వేగవంతం చేసి జిల్లా ఎస్పీ ఉన్నతాధికారులకు నివేదికను సమర్పించేందుకు కేసును త్వరితగతిన చేదించేందుకు సంతోష్ కృషి చేస్తారని మృతుల కుటుంబ సభ్యులు జిల్లా ప్రజలు ఆసక్తికరంగా ఉన్నారు. ఏది ఏమైనా నిజం నిగ్గ తెలవాలని పట్టుదలతో పోలీసులు కృషి చేస్తున్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ మృతి బాధాకరం

**సూర్య- బిక్కనూర్**



దేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అకాల మరణం దేశానికి తీరని లోటని,టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్య దర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. శుక్రవారం మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం ఆర్థిక కష్టాలలో ఉన్నప్పుడు ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిన మహనీయుడు మన్మోహన్ సింగ్ అని, ఆయన మృతి దేశానికే కాకుండా కాంగ్రెస్ పార్టీకి తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు మమ్మద్ ఇలియాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్యాల సుదర్శన్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్, మహమ్మద్ ఘజి, వెంకటేష్ గౌడ్ తదితరులు ఉన్నారు

# గురుకుల పాఠశాలలో పార్ట్ టైం అధ్యాపకుల దరఖాస్తుల ఆహ్వానం

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలోని స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మరియు కళాశాలలో పార్ట్ టైం ప్రతిపాదికన ఉపాధ్యాయు లుగా పని చేయుటకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ రఘు ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో టీజీటీ గణిత శాస్త్రం ఇంగ్లీష్ మీడియంలో బోధించుటకు బీఈడీ,పీజీ చేసి ఇంగ్లీష్ బోధనలో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం ఉంటుందని, ఆసక్తి కలవారు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ చెప్పారు.డేమో ప్రతిపాదికన ఉపాధ్యాయులను సెలెక్ట్ చేయడం జరుగుతుందని ఆసక్తి కలిగిన వారు ఈనెల 30వ తేదీ సోమవారం ఒరిజినల్ సర్టిఫికెట్లతో కళాశాలలో హాజరుకావాలని,మిగతా వివరాలకు తనను సంప్రదించాలని ప్రిన్సిపల్ రఘు తెలిపారు.

# దోమకొండ మండల కేంద్రంలో బిజెపి విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం



**సూర్య కామారెడ్డి**

కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం రోజునదోమకొండ మండల కేంద్రంలో బీజేపీ కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థాగత మార్పుల్లో భాగంగా 93 బూత్ అధ్యక్షుడిగా నీల అరుణ్ కుమార్, 94 బూత్ అధ్యక్షుడిగా కొండల్ రెడ్డి, 95 బూత్ అధ్యక్షుడిగా నాయిని కృష్ణారెడ్డి, 96 బూత్ అధ్యక్షుడిగా మామిడ్ల నవీన్, 97 బూత్ అధ్యక్షుడిగా నరేష్, 98 బూత్ అధ్యక్షుడిగా %జూ%. వేణు, 99 బూత్ అధ్యక్షుడిగా యశ్వంత్ గౌడ్, 100 బూత్ అధ్యక్షుడిగా ప్రభాకర్, 101 బూత్ అధ్యక్షుడిగా నర్సింలు, 102 బూత్ అధ్యక్షులుగా చిట్యాల రవీందర్ రెడ్డి, 103 బూత్ అధ్యక్షురాలుగా అంజలి అంజలి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం బూత్ అధ్యక్షులతో కలిసి పట్టణ పుర వీధుల్లో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ కుంటా లక్ష్మారెడ్డి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు విపుల్ జైన్ బూత్ అధ్యక్షులను సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు విపుల్ జైన్ మాట్లాడుతూ గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల మాదిరిగానే దోమకొండ పట్టణంలో రాబోయే స్థానిక ఎన్నికల్లో సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులతో పాటు MPTC, ZPTC సొసైటీ ఎన్నికల్లో కూడా బీజేపీ నాయకులను గెలిపించుకొని కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి కి బహుమతిగా ఇచ్చి ఆయన అనుకున్న అవినీతి లేని కామారెడ్డి లో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేయటం జరిగింది. పార్టీ బలోపేతానికి, ఎన్నికల్లో పార్టీ విజయానికి, పార్టీ సిద్ధాంతాలను, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో బూత్ అధ్యక్షుల పాత్ర కీలకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ కుంట లక్ష్మారెడ్డి బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులువిపుల్ జైన్, నీలం చినరాజులు మండల బిజెపి కార్యకర్తలు జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## మన్మోహన్ సింగ్‌కు నివాళులర్పించిన కాంగ్రెస్ నేతలు

**సూర్య రాజంపేట**



చిన్నమల్లారెడ్డిలో మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ కి కాంగ్రెస్ పార్టీ నేతలు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు అనుముల రామ్ కుమార్మాట్లాడుతూ, మన్మోహన్ సింగ్ ఆర్థిక వ్యూహాలు భారతదేశ అభివృద్ధికి కీలకమని, ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. దేశానికి ఎంతో గొప్పదనం చేకూర్చిన ఆ మహనీయుడు దేశ ప్రజల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోతారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్ధ రాములు, రాజాగౌడ్, రమేష్, ఏలూరు లక్ష్మణ్, రాములు. పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ సేవలు మరువలేనివి

**-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర నారగౌడ్**

**సూర్య ,లింగంపేట్**



మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ సేవలు మరువలేనివని లింగంపేట్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర నారగౌడ్ అన్నారు. గురువారం రాత్రి ఆయన అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమన్నారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి భారతదేశ ప్రజలకు తీరని లోటన్నారు. లింగంపేట్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్తి నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మౌనం పాటించి భారతదేశానికి ఆయన చేసిన సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జొన్నల రాజు, లింగంపేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ దశరథ్ నాయక్, లింగంపేట్ టౌన్ అధ్యక్షుడు ప్రసాద్ గౌడ్,మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ నగేష్,సమన్వయ కమిటీ సభ్యులు,కాంగ్రెస్ నాయకులు జగ్గాని రవి,అట్టం శ్రీను,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గోపాల్, పూల్ సింగ్,మండల సీనియర్ నాయకులు రాంరెడ్డి,లక్ష్మారెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు

**- మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్**

**సూర్య నాగిరెడ్డిపేట్ .**



భారతదేశాన్ని ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కించిన ఆర్థిక సంస్కరణల రూపశిల్పి మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అనారోగ్యంతో మృతి చెందడం దేశానికి తీరని లోటు అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్ అన్నారు. శుక్రవారం ఆయన నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులతోకలిసి మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి రెండు నిమిషాల పాటు మౌనంపాటించి శ్రద్ధాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ. భారత ఆర్థిక వ్యవస్థ సంస్కరణలో మన్మోహన్ సింగ్ సేవలు కీలకమైనవని, ప్రధానిగా, ఆర్థికవేత్తగా దేశానికి ఆయన చేసిన సేవలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, క్రమశిక్షణ కమిటీ సభ్యులు రామచంద్రా రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి దివిటి కిష్టయ్య, గోపాల్ పెట్ గ్రామ అధ్యక్షుడు శేఖర్, మండల మైనారిటీ అధ్యక్షుడు ఇమామ్,నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గులాం హుస్సేన్, మండల యూత్ అధ్యక్షుడు శ్రీరామ్ గౌడ్, మండల మాజీ కోఆప్షన్ సభ్యుడు షాహెద్ పాష, నాయకులు సుధాకర్,నర్సింహారెడ్డి, మధు, మసూద్, ఫారూఖ్,సోఫి, ఖలీం, న్యాయవాది భూమ రవి గౌడ్, హైమద్, దివిటీ రాజు, పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి మృతి

**సూర్య మాక్లూర్**

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. మాక్లూర్ ఎస్ఐ రాజశేఖర్ కథనం ప్రకారం మండలంలోని చిక్లీ గ్రామానికీ చెందిన కారం మహేందర్ (45) గురువారం అప్పుల బాధ తాళలేక పురుగుల మందు సేవించి మృతి చెందడం జరిగింది. పురుగుల మందు సేవించిన వెంటనే జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందారు. భార్య కారం సునీత పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

**సూర్య, భీమ్‌గల్**



ముఖ్యమంత్రి సహాయానిది ద్వారా అందజేస్తున్న ఆర్థిక సహాయం ద్వారా నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందుతుందని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జేజే నర్సయ్య అన్నారు. శుక్రవారం పట్టణంలో పలువురికి మంజూరు అయిన చెక్కులను పార్టీ శ్రేణులతో కలిసి అందజేశారు. బాల్కొండ నియోజకవర్గం ఇంచార్జి ముత్యాల సునిల్ కుమార్ సహకారంతో పట్టణంలోని 16 మందికి చెక్కులు మంజూరు అయినట్టు తెలిపారు. లబ్ధిదారుల తరపున ముత్యాల సునిల్ కుమార్ తో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎస్సీ సెల్ మండల్ ప్రెసిడెంట్ పర్స అనంత్ రావు, కాంగ్రెస్ నాయకులు మల్లెల లక్ష్మణ్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు వాక మహేష్, సుంకరి సురేష్, సీహెచ్ గంగాధర్, బోర్ లింగం, సాయిబాబా, తోట సతీష్, నవీద్, మొండి దినేష్, భూషణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప అరట్టు వేడుకలు

**సూర్య, లింగంపేట్**



లింగంపేట్ మండల కేంద్రంలో శుక్రవారం అయ్యప్ప స్వాములు ఆరట్టు వేడుకలను ఘనంగా నిర్వహించారు. లింగంపేట్ రామాలయ సన్నిధానం నుండి ప్రధాన వీధుల గుండా అయ్యప్ప స్వామి విగ్రహాన్ని వాహనంలో ఊరేగించారు. ఆరట్టు వేడుకలను పురస్కరించుకొని అయ్యప్ప స్వాములు భక్తి పారవశంతో పాటలు పాడుతు ఊరేగింపును వైభవంగా తీశారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు చంద్రమౌళి స్వామి,రవి గౌడ్ స్వామి,శ్రీకాంత్ స్వామి,గౌతమ్ స్వామి,దత్తు స్వామి సురేష్ స్వామి,సిద్ధగౌడ్ స్వామి,పోతన్ గౌడ్ స్వామి,కన్య స్వాములు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ లలో సమస్యలు పరిష్కరించాలి

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని బస్వాపూర్ డబుల్ బెడ్ రూమ్ లలో నెలకొన్న మౌలిక సమస్యలను పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం శుభకార్యం నిమిత్తం వచ్చిన ఆయనకు డబుల్ బెడ్ రూమ్ లలో నివాసముంటున్న ప్రజలు సమస్యలను వివరించారు. తాగునీటి, డ్రైనేజీ సమస్యలు ఉన్నాయని ఆయనకు వివరించారు. మాజీ ఎమ్మెల్యే వెంట బిఆర్ఎస్ పార్టీ మహిళా నాయకులు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల యజమానులున్నారు

## మాజీ ప్రధాన మంత్రికి ఘనంగా నివాళులు

**సూర్య, బోధన్**



నిజామాబాద్ జిల్లా బోధన్ నియోజకవర్గం సాలురా మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారత దేశ మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ కి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంధర్నా రవి, సాలురా గ్రామ అధ్యక్షులు అల్లే జనార్ధన్ , కేజీ గంగారాం, ఇల్తేపు గంగారాం, సోక్కం రవి, సాలురా లక్ష్మణ్, ఫాతేపూర్ గౌస్, తగ్గెల్లి దేవరావు, హుంసా మూర్గే శంకర్,తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి గృహనిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్‌గా పి. విజయ పాల్ రెడ్డి నియామకం

**సూర్య కామారెడ్డి**



కామారెడ్డి గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ గా పి.విజయ్ పాల్ రెడ్డి నీ ప్రభుత్వం నియమించింది. ఈ మేరకుఅయన శుక్రవారం కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ను కలిసి పూల బొకే ను అందించారు. గృహనిర్మాణ శాఖను మరింత పటిష్టవంతంగా తయారుచేసి పేదలకు న్యాయం చేయాలని సందర్భంగా ఆయనకు సూచించారు. విజయ పాల్ రెడ్డి గతంలో హైదరాబాద్ లోని రాజీవ్ స్వగృహని లో పని చేశారని ఆయన సమర్థవంతంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలో విధులు నిర్వహిస్తారని వ్యక్తం చేశారు.

## మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మృతికి శ్రద్ధాంజలి

**సూర్య రాజంపేట**



రాజంపేట మండల కేంద్రంలో మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ చనిపోవడం పట్ల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ బెస్త చంద్రం, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు జూకంటి సుధాకర్ రెడ్డి, కిసాన్ సెల్ గ్రామ అధ్యక్షుడు సురేష్, మైనారిటీ నేతలు జబ్బర్ అలీ, హైమద్ అలీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు భీమయ్య. భాగయ్య, భాగయ్య, కుమ్మరి సిదయ్య, కుమ్మరి సంగయ్య, గ్యార బాలరాజ్ పాల్గొన్నారు. వారి సేవలను స్మరించుకుంటూ, దేశానికి ఆయన చేసిన కృషిని కొనియాడారు.

## రైతుల సమీక్ష సమావేశానికి హాజరు కావాలి

**సూర్య రెంజల్**

రైతుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసినటువంటి రైతుల సమీక్ష సమావేశానికి మండలంలోని రైతులు తరలి రావాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ మోబిన్ ఖాన్ అన్నారు. శుక్రవారం ఆయన పత్రిక ప్రకటనలో తెలుపుతూ... రైతుల సంక్షేమ ఆర్థికే అభివృద్ధి లక్ష్యంగా బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే మాజీమంత్రి సుదర్శన్ రెడ్డి సమక్షంలో ఏర్పాటు చేసినటువంటి రైతుల సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎడ పల్లి మండలంలోని సరయు ఫంక్షన్ హాల్ లో మధ్యాహ్నం ఒంటిగంటకు సమావేశాన్ని షుగర్ కెన్ కమిషనర్ తో పాటు జిల్లా కలెక్టర్ పాల్గొనడం జరుగుతుందని తెలిపారు. చెరుకు సాగు చేస్తున్న రైతులు మరియు చెరుకు సాగు ఆసక్తి ఉన్న రైతులతో సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. రెంజల్ మండలంలోని రైతులు భారీ ఎత్తున హాజరు కావాలన్నారు.

## మాజీ ప్రధాన మంత్రికి ఘనంగా నివాళులు

**సూర్య బీర్కూర్**



భారతదేశ మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి బీర్కూరు మండల కేంద్రంలోని గాంధీ చౌక్ వద్ద స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మౌనం పాటించి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతునికి ప్రార్థించినారు. తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి, చైర్మన్ కాసుల బాలరాజు. పోచారం మాట్లాడుతూ డాక్టర్ మన్మోహన్ సింగ్ ఆర్థిక సంస్కరణలకు ఆధ్యుడని మితభాషి, మేధావి, అజాతశత్రువు అని కొనియాడారు. 1932 లో పంజాబ్ లో జన్మించారని, ఆర్థిక శాస్త్రవేత్తగా ప్రస్థానం ప్రారంభించి, దేశ ఆర్థిక వ్యూహాన్ని మారుస్తూ దేశంలో కీలక పాత్ర పోషించారని, 2004 నుంచి 2014 వరకు రెండు పర్యాయాలు భారత ప్రధానమంత్రిగా సేవలందించారని, రిజర్వు బ్యాంకు గవర్నర్ వంటి పదవి బాధ్యతలను నిర్వహించారని, ప్రధానమంత్రిగా తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసి ప్రజల కలలను సహకారం చేశారని, ఆయన మృతి దేశానికి తీరని లోటని ఆయన మరణం పట్ల వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం శ్యామల, మాజీ ఎంపీపీ రఘు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యామ రాములు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శంకర్, పార్టీ సీనియర్ నాయకులు సానేపు గంగారం, కొల్లిగాంది, శశికాంత్ పాల్గొన్నారు.